సాధారణ ఉప్పు, దాని సంఘటిత మూలకాలు

బ్రైన్ ద్రావణ విద్యుత్ విశ్లేషణం

- బ్రైన్ ద్రావణం అంటే?

జ. ఉప్పు నీటి ద్రావణం

- బ్రైన్ ద్రావణాన్ని విద్యుద్విశ్లేషణం చేస్తే లభించేది?

జ. సోడియం హైడ్రాక్సైడ్

- బ్రైన్ విద్యుద్విశ్లేషణ ప్రక్రియలో ఉప ఉత్పన్నాలు?

జ. ఆనోడ్ వద్ద–క్లోరిన్, క్యాథోడ్ వద్ద–హైడ్రోజన్

- నెల్సన్ ఘటం లోపలి భాగాన్ని ఏ పదార్థంతో చేస్తారు?

జ. ఆస్బెస్టాస్

- నెల్సన్ ఘటంలో కార్బన్ కడ్డీ ఆనోడ్‌గా పనిచేస్తే క్యాథోడ్‌గా పనిచేసేది?

జ. నెల్సన్ ఘటంలోని ఇనుప పాత్ర(ఐరన్ వెసెల్)

- నెల్సన్ ఘటం విద్యుద్విశ్లేషణంలో క్యాథోడ్ వద్ద జరిగే చర్య?

జ. $2H_20+2e^- \rightarrow H_2+2(OH^-)$

- $Na^+ + OH^- \rightarrow NaOH$ చర్య ఎక్కడ జరుగుతుంది?

జ. ఘటంలో జరుగుతుంది. పాత్రలో NaOH మిగులుతుంది.

- $2Cl^- \rightarrow Cl_2+2e^-$ నెల్సన్ ఘటంలో ఎక్కడ జరుగుతుంది?

జ. ఆనోడ్ వద్ద

- కాస్ట్నర్ కెల్నర్ ఘటం మధ్య భాగంలో పాదరసం ఆనోడ్‌గా పనిచేస్తే చివరి విభాగాలు దేనిలా పనిచేస్తాయి?

జ. క్యాథోడ్‌లా.

- కాస్ట్నర్ కెల్నర్ ఘటం మధ్య భాగంలో పోసే ద్రవం?

జ. సోడియం హైడ్రాక్సైడ్

- కాస్ట్నర్ కెల్నర్ ఘటంలో చివరి విభాగాల్లో పోసే ద్రావణం?

జ. బ్రైన్ ద్రావణం

- సోడియం ఎమాల్గం అంటే?

జ. పాదరసం–సోడియం

- సోడియం ఎమాల్గం రసాయన నామం?

జ. NaHg

- కాస్ట్నర్–కెల్నర్ ఘటంలో ఇనుప క్యాథోడ్ వద్ద జరిగే చర్య?

జ. $2H_2o + 2e^- \rightarrow 2OH^- + H_2$

- $2NaHg \rightarrow 2Na^+ + 2Hg + 2e^-$ చర్య కెల్నర్ ఘటంలో ఎక్కడ జరుగుతుంది?

జ. ఆనోడ్ వద్ద